హర హర శివ శివ.. శంభోశంకర

న్యూ పటేల్‌నగర్ శివాలయంలో పూజలు నిర్వహించిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్

శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో స్వామి వారి పూజల్లో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

అంబర్‌పేట / చిక్కడపల్లి, మార్చి 8 : మహా శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని దేవాలయాలన్నీ శివనామ స్మరణతో మార్మోగాయి. హర హర..శివ శివ శంభో శంకర అంటూ భక్తులు శివ పారవశ్యంలో మునిగి తేలారు. ఛే నంబర్‌లోని శ్రీరామ్‌మందిర్‌లో శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం సొసైటీ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుంచి సామూహిక ఏకవార రుద్రాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. సొసైటీ ప్రతినిధులు అడ్వకేట్ గణేశ్, బింగి రమేశ్ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు ఈ . విజయ్‌కుమార్‌గౌడ్, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, కన్నె ఉమా యాదవ్, వై. అమృత పాల్గొన్నారు.

చిక్కడపల్లిలోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో శుక్రవారం మహా శివరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్,చిక్కడపల్లి సీఐ సీతయ్య, దేవాలయం మాజీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్ స్వామివారి దర్శించుకున్నారు.

కార్వాన్‌లోని శివాలయంలో భక్తుల పూజలు

కవాడిగూడ : శ్రీ భవాని శంకర్ ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఈఓ బి. జ్యోతి, ఆర్. శ్రీనివాస్

మహా శివరాత్రిని పురస్కరించుకొని గోల్నాకలోని శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ, బీఆర్ఎస్ నాయకుడు సంతోష్.

– అంబర్‌పేట, మార్చి 8

నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని శివాలయంలో రుద్రాభిషేకంలో పాల్గొన్న బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు దంపతులు, సుశీల్ మహారాజ్, సేన ప్రతినిధులు వై శ్రీనివాస్, మంజుల, కిరణ్, అస్మిత్, నీలేశ్, దక్షిత, ధనుశ్. -అబిడ్స్, మార్చి 8

గోల్నాక : బర్కత్‌పుర ప్రసాద్ ఎన్‌క్లేవ్ ఉమామహేశ్వర ఆలయంలో మహా రుద్రాభిషేకం

చెప్పల్‌బజార్ శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న నాగేందర్‌బాబ్జి, సదానంద్

– కాచిగూడ, మార్చి 8

ఆహ్వానం



జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న టీటీడీ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మెట్టు రాఘవేంద్ర. - అబిడ్స్

యాదాద్రి అఖండ జ్యోతి రథయాత్ర ప్రారంభం

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్రను శుక్రవారం నిర్వహించారు. చిక్కడపల్లి ప్రధానరోడ్డులో అఖండ జ్యోతి యాత్ర చేరుకోగానే భక్తులు స్వాగతం పలికారు. వ్యాపారవేత్త ఎన్ఆర్. రాఘవేంద్రరావు, అఖండ జ్యోతి యాత్ర కమిటీ చైర్మన్ ఎస్.వెంకట్‌రెడ్డి పూజలు చేశారు. యాత్ర 11 న యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకుంటుందని, అనంతరం బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని ఆయన తెలిపారు.

– చిక్కడపల్లి, మార్చి 8

పురానాపూల్‌లో పూజలలో పాల్గొన్న జస్టిస్ రాధిక జైస్వాల్, మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ దళిత రత్న పి. మాణిక్‌రావు

– అబిడ్స్, మార్చి 8

చాంద్రాయణగుట్ట : గౌలిపుర శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయంలో శివుడి పూజలో పాల్గొన్న భక్తులు

శంకర్‌బాగ్‌లోని శ్రీ తుల్జాభవాని ఆలయంలోని శివాలయంలో అభిషేకం చేస్తున్న సెట్విన్ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు ఎస్. ధన్‌రాజ్ దంపతులు. - అబిడ్స్, మార్చి 8

మహా శివరాత్రి సందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం రాత్రి 'శివోహం రాగ జాగరణ' నిర్వహించారు. వాసవి ఆర్ట్స్ సాయి ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటల నుంచి భక్తి గీతాలు, నేత్రదాన శిబిరం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సహ సంపర్క్ ప్రముఖ్ విశేష్ సంపర్క్ విభాగ్, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాలివాహన పండరీనాథ్, అంబరీశ్ సింగ్‌తో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

- కవాడిగూడ, మార్చి 8

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. - మెహిదీపట్నం, మార్చి 8

నానల్‌నగర్‌లో ఉన్న సల్మా ఆస్పత్రిలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అశ్వక్ అహ్మద్, మైత్రి సభ్యులు అక్బర్ పాల్గొని మహిళలను సన్మానించారు.

- మెహిదీపట్నం మార్చి 8

అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొగ్గులకుంటలోని దవాఖానలో ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్ పేరుతో నిర్వహించారు. ఫౌండేషన్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ పాల్గొన్నారు. - అబిడ్స్, మార్చి 8

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎన్.లెనిన్, కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. నింబోలిఅడ్డలో ట్రాఫిక్ మహిళా సిబ్బందితో పాటు జీహెచ్ఎంసీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై వీర మల్లయ్య, జ్యోతి, లక్ష్మి, సుమలత, లావణ్య పాల్గొన్నారు. - కాచిగూడ, మార్చి 8

మహిళా దినోత్సవం సందర్భంగా చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎయిర్ కొండ సీతయ్య ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి ప్రతిభా పురస్కారాలను అందజేసి సన్మానించారు. ఎస్సైలు నాగరాజు, అభిలాష్ పాల్గొన్నారు. - చిక్కడపల్లి, మార్చి 8

కాచిగూడ డిపోకు ఉత్తమ అవార్డు

ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వారా నిర్వహించిన గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన హైదరాబాద్ రీజియన్‌లోని కాచిగూడ డిపోకు ఉత్తమ అవార్డు దక్కింది. కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ టి. రఘుకు అవార్డుతో పాటు ప్రశాంసా పత్రాన్ని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అందజేశారు. కార్యక్రమంలో ఈడీలు వెంకటేశ్వర్లు, రీజినల్ మేనేజర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

- కాచిగూడ, మార్చి 8

దోమల నివారణకు చర్యలు

నాంపల్లి నియోజకవర్గం మల్లెపల్లి డివిజన్‌లో శుక్రవారం ఎంటామాలజీ విభాగం అధికారులు దోమల నివారణకు చర్యలు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి రసాయనాలను పిచికారీ చేశారు.

- మెహిదీపట్నం, మార్చి 8

మన్మాడ్ రైల్లో మంగళసూత్రం అపహరణ

కాచిగూడ,మార్చి 8: మన్మాడ్ రైల్లో ప్రయాణికురాలి మంగళసూత్రాన్ని తస్కరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. కవాడిగూడకు చెందిన సుగుణబాయి(52) మన్మాడ్ రైల్లో కాచిగూడకు వస్తుండగా నాగర్‌సోల్ రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు రైల్లోకి ప్రవేశించి సుగుణబాయి మెడలో ఉన్న 5 తులాల మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయారు. శుక్రవారం కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సుగుణబాయి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం మన్మాడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

రిజర్వేషన్లు కల్పించాలి

జీవో నం.3ను రద్దు చేసి జీవో నం. 41ని అమలు చేసి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ కవిత శుక్రవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడ్డి, సామల హేమ తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మార్చి 8

గంగ పుత్రులు.. రాణించేందుకు ఉద్యమించాలి

గంగ పుత్రులు అన్ని రంగాల్లో రాణించేందుకు ఉద్యమించాలని తెలంగాణ ప్రదేశ్ గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు గడప శ్రీహరి పిలుపునిచ్చారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర మహిళా విభాగం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా రాచమళ్ల స్వర్ణలత, వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవీలత, ప్రధాన కార్యదర్శులుగా చెరక సంగీత, మంగి నిపల్లి సునీత, ఉపాధ్యక్షురాలుగా కూర పద్మ, గడ్డం మంజుల, తాండ్ర లత, గొంగిడి శ్రీలతను ఎన్నుకున్నట్లు తెలిపారు. – కవాడిగూడ

మహిళలతోనే అభివృద్ధి

మహిళలతోనే అభివృద్ధి జరుగుతుందని డాక్టర్ వరలక్ష్మి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రొఫెసర్ విజ్జులత, ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సభ్యులు వెంకటరమణ, మహదేవ్, లలితాదేవి, శిల్పాబంగ్ పాల్గొన్నారు. - కాచిగూడ, మార్చి 8

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నానల్‌నగర్‌లోని ఆలివ్ దవాఖానలో మహిళలకు ఆలివ్ సెరోనా ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నుంచి మార్చి 18వ తేదీ వరకు తక్కువ ధరకు ఆరోగ్య ప్యాకేజీలతో ఆఫర్‌లను ప్రకటించినట్లు తెలిపారు. - మెహిదీపట్నం, మార్చి 8

వనితా శతకము పుస్తకావిష్కరణ

కల్యాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో సంగీత విభావరి, కవి సమ్మేళనం, వనితా శతకము పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రముఖ కవి నోరి రఘురామమూర్తి రచించిన వనితా శతకము పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ, గిడుగు కాంతికృష్ణ, మలుగ అంజయ్య, సుధా, రాధా కుసుమ, టివి శిరీష, నోరి రఘురామమూర్తి, వేంకట హేమకల్యాణి పాల్గొన్నారు. - ముషీరాబాద్, మార్చి 8

శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన దీపక్‌జాన్‌కు చార్మినార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జ్ కె వెంకటేశ్ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు.

- అబిడ్స్, మార్చి 8

బర్కత్‌పురలో నిర్వహించిన రుద్రాభిషేకంలో పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు పొరాండ్ల శారద, హైకోర్టు అడ్వకేట్ జి.ఎల్. నర్సింహారావు తదితరులు.

- అంబర్‌పేట

మహిళా దినోత్సవం సందర్భంగా దోమలగూడలోని లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఆమ్ ఆద్మీ తెలంగాణ మహిళా శక్తి విభాగం ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఆప్ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునగౌడ్, ఉపాధ్యక్షురాలు అర్షియాఖాన్, సహాయ కార్యదర్శులు దేవిక, మానిక పాల్గొన్నారు.

- కవాడిగూడ, మార్చి 8

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT ZAHEERABAD.
O.S.No. 117 of 2021

Between:-
Mohd Abdul Imran ...Plaintiff
AND
Syed Fayaz Ali & Others ...Defendants
To
1. Syed Fayaz Ali, S/o Syed Pasha Miya, Age 58 years, Occ : Business, R/o H.No.1-94,Alipur Village, Zaheerabad-Telangana State.
2. Syed Mohd Yaseen, S/o Saheb Hussain, Age about 62 years, Occ: Business, R/o H.No.1-4-307/D/6, Bholakpur, Musheerabad, Hyderabad-T.S.
3. Mohd Abdul Sattar,S/o Mohd Abdul Qadeer, Age about 42 years, Occ: business, R/o H.No.9-4-29/11/13, Hakeempet, Toli Chowki, Hyderabad-T.S.
Please take notice that the above named Plaintiff has filed above Suit for the relief of cancellation of registered sale deed document No.7472 of 2008 dated 23-12-2008 and document No.751 of 2021 dated 21-01-2021 and Perpetual Injuction against you and another and the said case is posted on 15 -03-2024 for your appearance.
That you are required to appear in the above case either personally or through counsel on 15-03-2024 at 10 : 30 Am before the Hon'ble Junior civil Judge at Zaheerabad , otherwise the above case will be heard decided exparte.
// By Order of the Court //
Sd/- MOHD.GHULAM SARWAR
ADVOCATE
D.No.10-3-14/ B/9/ 1, Ground floor, Row Houses behind Okaz complex, Mehdipatnam, Hyderabad-500 028.
Cell: 9885150195 - 9032256477